KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 102 | సోమవారం 30 మార్చి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

## నేటి మాట

విద్య బాల్యానికి మాత్రమే పరిమితం కాదు. నాకున్న కొద్ది శక్తితో ఇంకా నేర్చుకోవాల్సిన విషయాలెన్నో ఉన్నాయి



-స్వామి వివేకానంద

## గంజాయి మత్తులో పోలీస్ సిబ్బందిపై యువకుల దాడి

వాగ్వివాదం శాంతింప చేసే క్రమంలో ఉద్రిక్తత

వీడియో తీస్తున్న పోలీసులపై అడ్డంకులు

విచక్షణారహితంగా దాడి

ఎస్సై చేరుకునేలోపు పరారైన నిందితులు

నలుగురిపై కేసు నమోదు


2 లో

## అమిత్ షాతో వెంకయ్యనాయుడు భేటీ..

ఏపీ అసెంబ్లీ తీర్మానానికి మద్దతు విజ్ఞప్తి

పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరింపు

శంకుస్థాపన జ్ఞాపకాలు గుర్తుచేసిన వెంకయ్య

కేంద్రం నుంచి సానుకూల స్పందన

కేబినెట్ ఆమోదమే మిగిలిందన్న సమాచారం


2 లో

## 'కష్టకాలంలో అండగా నిలిచారు' గల్ఫ్ దేశాల ప్రజలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు

యుద్ధంలో సహాయం

భారతీయుల తరలింపు

విమానాల సహకారం

దౌత్య బలం

భద్రతపై ప్రశంసలు


2 లో

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరపడే ఛాన్స్..

ఐదు షరతులు ముందుకు

దాడులు ఆపాలన్న డిమాండ్

ఆంక్షలు ఎత్తివేయాలి

సైన్యం ఉపసంహరణపై పట్టుబాటు

నష్టపరిహారం కోరిన ఇరాన్

మధ్యవర్తిత్వానికి కొన్ని దేశాలు


2 లో

# టీవీకే అభ్యర్థుల లిస్ట్ విడుదల

## 2 స్థానాల్లో పోటీ చేయనున్న విజయ్

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): తమిళనాడు రాజకీయాల్లో సంచలనం రేపుతూ తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, దళపతి విజయ్ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగారు. ఆదివారం చెన్నైలో భారీ భద్రత మధ్య జరిగిన కార్యక్రమంలో తన పార్టీ అభ్యర్థుల పూర్తి జాబితాను ఆయన ప్రకటించారు. ఏప్రిల్ 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఈ జాబితా విడుదల రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది.

రెండు స్థానాల నుంచి విజయ్ పోటీ

నటుడి నుంచి రాజకీయ నాయకుడిగా మారిన విజయ్.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. చెన్నైలోని పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గ స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగుతున్నారు. పార్టీలోని సీనియర్ నాయకులకు కీలక స్థానాలను విజయ్ కేటాయించారు. సీనియర్ నేతలు ఎన్. ఆనంద్, ఆధవ్ అర్జున, కె.ఎ. సెంగోట్టయన్, సి.టి.ఆర్. నిర్మల్ కుమార్‌లను వివిధ స్థానాల నుంచి అభ్యర్థులుగా ప్రకటించారు. తన పేరును నామినేషన్ పత్రాల్లో సి. జోసెఫ్ విజయ్ గా పేర్కొంటానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ


2 లో

ఎన్నికల గుర్తు అయిన విజిల్ కు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సామాన్యులకే పెద్దపీట: అభ్యర్థుల ఎంపికపై విజయ్ మాట్లాడుతూ.. "ఈ రోజు చాలా ముఖ్యమైన రోజు. ప్రజల నిజమైన రక్షకులను మీకు పరిచయం చేస్తున్నాను.

## పైప్ లైన్ ద్వారా రోజుకు 70 లక్షల బ్యారెళ్లు సప్లై



2 లో

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా చమురు కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే తాత్కాలికంగా అమెరికా యుద్ధానికి బ్రేక్ వేసిన నేపథ్యంలో ఇప్పుడిప్పుడే చమురు సరఫరా కొనసాగుతోంది. అయినప్పటికీ అమెరికాకు సపోర్ట్ చేసిన దేశాల నౌకలను హోర్ముజ్ జలసంధి దగ్గర ఆపేస్తోంది ఇరాన్.

## అసెంబ్లీలో దుమారం

### పాడి కౌశిక్ రెడ్డికి పదవీ గండం?


2 లో

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వైఖరిపై శాసనసభలో దుమారం చెలరేగింది. కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి అనుచితంగా ప్రవర్తించారని ఆయనపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. కడియం శ్రీహరి మాట్లాడుతుండగా కౌశిక్ రెడ్డి బెదిరించారని, గన్?తో కాల్చి పడేస్తానని కౌశిక్ చేయితో సైగల్ చేశారనే ఆరోపణలు రావడంతో కౌశిక్ రెడ్డి వీడియో పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పీకర్ ను కోరారు. కౌశిక్?రెడ్డిని ఎమ్మెల్యేగా బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ట్రంప్‌కు బిగ్ షాక్.. దేశవ్యాప్తంగా 'నో కింగ్స్' భారీ నిరసనలు!

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): తమ ఒప్పందానికి అంగీకరించని దేశాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్న అమెరికాకు, ట్రంప్‌కు సొంత దేశంలో బిగ్ షాక్ తగులుతుంది. దేశ చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో లక్షలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తుతున్నారు. 'నో కింగ్స్' గ్రూప్ ఆధ్వర్యంలో మార్చి 28న యూఎస్ వ్యాప్తంగా నిర్వహించిన ఈ నిరసనలు అగ్రరాజ్యాన్ని కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న నేపథ్యంలో, ఈ సైనిక చర్యల వల్ల ఇంధన ధరలు 35 శాతం పెరగడం, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకడంతో సామాన్యుల జీవన వ్యయం భారమైంది. దీనికి నిరసనగా న్యూయార్క్, వాషింగ్టన్ డీసీ, శాన్ ఫ్రాన్సిస్కో వంటి ప్రధాన నగరాలతో పాటు 3,000కు పైగా చిన్న పట్టణాల్లోనూ ప్రజలు భారీ ర్యాలీలు చేపట్టారు.

ఈ నిరసనల్లో కేవలం యుద్ధ వ్యతిరేకతే కాకుండా, అమెరికా ప్రభుత్వం అమలు చేస్తున్న కఠినమైన వలస విధానాలు, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనపై కూడా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




2 లో

వాషింగ్టన్‌లోని నేషనల్ మాల్ వద్ద వేలాది మంది ప్రజలు "మాకు ప్రజాస్వామ్యం కావాలి - నిరంకుశత్వం వద్దు" అంటూ నినదించారు. సెనేటర్ బెర్నీ సాండర్స్, నటుడు రాబర్ట్ డి నీరో వంటి ప్రముఖులు సైతం ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. అక్టోబర్‌లో జరిగిన గత నిరసనల్లో 70 లక్షల మంది పాల్గొనగా, ఈసారి ఆ సంఖ్య కోటి దాటవచ్చని అంచనా వేస్తున్నారు, ఇది అమెరికా చరిత్రలోనే అతిపెద్ద పౌర నిరసనగా మారుతోంది.

# ఆత్మగౌరవ నినాదానికి 44 ఏళ్లు

# టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

- ఎన్టీఆర్ స్థాపన - రాజకీయాల్లో కొత్త దిశ
- తెలుగు ఆత్మగౌరవ నినాదం ప్రభంజనం
- 9 నెలల్లోనే అధికారంలోకి టీడీపీ
- సంక్షేమ పథకాలతో 'అన్న' ఎన్టీఆర్
- మహిళలు, విద్య రంగాల్లో విప్లవాత్మక నిర్ణయాలు
- చంద్రబాబు హయాంలో హైటెక్ అభివృద్ధి
- హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడం
- జాతీయ రాజకీయాల్లో కింగ్ మేకర్ పాత్ర
- నవ్యాంధ్ర నిర్మాణం - కొత్త దశలో టీడీపీ



న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): టీడీపీ.. తెలుగువారి కోసం స్థాపించిన పార్టీ. ఈ పార్టీ పురుడుపోసుకుని ఆదివారం నాటికి 44 వసంతాలు పూర్తయి.. 45వ ఏటలోకి అడుగు పెడుతోంది. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకూ ఎన్నో ఆటుపోట్లు, వేధింపులను తట్టుకుని నిలబడింది. కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకున్న యువతకు టీడీపీ ఓ మార్గం చూపించిందనడంలో సందేహం లేదు. 1982 మార్చి 29న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఆనాడు ఆయన విత్తిన బీజం నేడు మహావృక్షమై తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసింది.

**తెలుగు ఆత్మగౌరవ నినాదంతో ప్రభంజనం**

1982 మార్చి 29న హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 60 ఏళ్ల వయసులో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. "తెలుగువారి ఆత్మగౌరవం" అనే నినాదంతో ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, చైతన్య రథంపై రాష్ట్రమంతటా పర్యటించి ప్రజల్లో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని దక్కించుకుని, దేశ రాజకీయాల్లోనే ఒక రికార్డు సృష్టించారు. 1983 జనవరి 9న ఎన్టీఆర్ తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ తొలిపోటీలో నిలబడిన అభ్యర్థుల్లో 28 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు, 20 మంది వైద్యులు, 47 మంది న్యాయవాదులు, 8 మంది ఇంజినీర్లు, 128 మంది పట్టభద్రులు ఉన్నారు.

**సంక్షేమ పథకాలకు ఆద్యుడు 'అన్న' ఎన్టీఆర్**

పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన 2 రూపాయలకే కిలో బియ్యం పథకం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనితో పాటు జనతా వస్త్రాలు, పక్కా గృహాల నిర్మాణం, వితంతువులకు పెన్షన్లు వంటి వినూత్న పథకాలను అమలు చేసి 'అన్న'గా పేదల గుండెల్లో నిలిచిపోయారు. అలాగే.. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం, మండల వ్యవస్థను తీసుకురావడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు పార్టీని ప్రజలకు మరింత చేరువ చేశాయి.

## భార్యతో గొడవ.. అడ్డొచ్చిన అత్తను చంపిన అల్లుడు


2 లో

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): మద్యం మత్తు మనిషిని పశువులా మార్చింది. సంసారంలో చెలరేగిన చిచ్చు చివరకు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న విషాద ఘటన నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలం కడమల గ్రామంలో చోటుచేసుకుంది. భార్యపై దాడి చేస్తుండగా అడ్డువచ్చిన అత్తను అల్లుడే కత్తితో పొడిచి కిరాతకంగా చంపాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. కడమల గ్రామానికి చెందిన సునీల్ అనే వ్యక్తికి కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి తన భార్యతో గొడవకు దిగాడు.

## నా సొంత భూమిని కేటీఆర్ వదల్లేదు.. సభలో ఓపెన్ అయిపోయిన దానం


2 లో

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాజకీయంలో మైనింగ్ మంటలు రేగాయి. అసెంబ్లీ వేదికగా మైనింగ్, ఇసుక అక్రమ రవాణాపై అధికార, విపక్షాల మధ్య రచ్చ పీక్స్ కు చేరింది.

మన క్రాంతి KR TV
ఇది వాస్తవ పత్రిక...
సోమవారం 30 మార్చి 2026

## 'కష్టకాలంలో అండగా నిలిచారు' గల్ఫ్ దేశాల ప్రజలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): పశ్చిమాసియా లో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు వేలాదిమంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు.

గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ చెప్పారు. 'కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది' అని ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరపడే ఛాన్స్.. ఐదు షరతులతో అమెరికాతో చర్చలకు ఇరాన్ ఒకే

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది. అయితే చర్చల ప్రక్రియ ప్రారంభం కావాలంటే అమెరికా తమ ఐదు షరతులను తప్పనిసరిగా అంగీకరించాలని ఇరాన్ స్పష్టంచేసింది. ఇరాన్ విధించిన షరతుల్లో ప్రధానంగా తమ భూభాగంపై, ముఖ్యంగా ఇంధన వనరులపై అమెరికా, దాని మిత్రదేశాలు చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది.

ఇరాన్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని విధించిన వాణిజ్య, చమురు ఆంక్షలన్నింటినీ పూర్తిగా ఎత్తివేయాలని కోరింది. అలాగే పశ్చిమాసియా ప్రాంతం నుంచి ముఖ్యంగా తమ సరిహద్దుల నుంచి అమెరికా సైనిక బలగాలను ఉపసంహరించుకోవాలని పేర్కొంది. వీటితోపాటు యుద్ధంవల్ల దెబ్బతిన్న తమ చమురు బావులు, ఇతర మౌలిక సదుపాయాలకు అమెరికా నష్టపరిహారం చెల్లించాలని, తమ దేశ సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తూ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకూడదని ఇరాన్ తేల్చిచెప్పింది.

ఖతార్, ఒమన్, స్విట్జర్లాండ్ వంటి దేశాలు ఈ చర్చల్లో మధ్యవర్తిత్వం వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇరాన్ విధించిన ఈ షరతులపై వైట్ హౌస్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. గతంలో 'షరతులు లేని చర్చల'కు మాత్రమే సిద్ధమని అమెరికా ప్రకటించిన నేపథ్యంలో తాజా పరిణామాలపై ఆసక్తి నెలకొంది. కాల్పుల విరమణ వంటి కొన్ని అంశాలపై సానుకూలంగా స్పందించినా నష్టపరిహారం వంటి డిమాండ్‌కు అమెరికా అంగీకరించడం కష్టమనే విశ్లేషణలు వినపడుతున్నాయి.

## రూ.500కోట్లు ఇవ్వండి..పాకిస్థానీల డిమాండ్

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): దేశ వ్యాప్తంగా ధురంధర్ 2 సినిమా ప్రభంజనం సృష్టిస్తోంది. కలెక్షన్స్ లో దూసుకు వెళ్తోంది. అయితే బాక్సాఫీస్ వసూళ్లలో ధురంధర్ 2 సినిమా దూసుకు వెళ్తున్న నేపథ్యంలో పాకిస్తానీల నుంచి ఆసక్తికర డిమాండ్ తెరపైకి వచ్చింది. ధురంధర్ 2 సినిమా కలెక్షన్స్ లో తమకు కొంత షేర్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ మేరకు దర్శకుడు ఆదిత్యధర్ ను డిమాండ్ చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

లాభాల్లో 70 నుంచి 80 శాతం షేర్ లేదా రూ. 500 కోట్లు అయినా ఈ సినిమా కలెక్షన్లలో ఇవ్వాలని పాకిస్తాన్లు కోరుతున్నారు. తమ పాకిస్తాన్ ప్రాంతంపైన సినిమా తీసినందుకు ఈ మొత్తాన్ని ఇవ్వాలని ఓవర్ గా రియాక్ట్ అవుతున్నారు. మీరు ఇచ్చే డబ్బులతో పాకిస్తాన్ దేశంలోని రోడ్ల రిపేర్, తాగునీటి లాంటి అభివృద్ధి పనులు చేపడుతామని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా ధురంధర్ 2 సినిమా ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూలు చేయడం గమనార్హం.

## అత్తను హతమార్చిన కోడలు..!



న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): నేటి కలియుగంలో మానవ సంబంధాలు రోజు రోజుకు దిగ జారిపోతున్నాయి. బంగారం కోసం అత్తను కోడలు హత మార్చిన సంఘటన గాంధారి మండలంలో చర్చనీయాంశంగా మారింది. గాంధారి ఎస్సై ఆంజనేయులు, గ్రామస్తులు తెలిపిన వివరాలప్రకారం.. మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన కావటి రుక్మవ్వ (73) కు ముగ్గురు కుమారులు ఉన్నారు. ముగ్గురు కుమారుల్లో పెద్ద కొడుకు, నడిపి కొడుకు మృతి చెందగా చిన్న కుమారుడు హైదరాబాద్ లో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. నడిపి కుమారుడైన భూమయ్య భార్య కోటవ్వకు మృతురాలు రుక్మవ్వకు అనేకసార్లు బంగారం, డబ్బుల విషయం లో గొడవలు జరిగాయని గ్రామస్తులు తెలిపారు. ఈ క్రమంలో అత్త దగ్గర ఉన్న బంగారం తో పాటు నగదును కాజేయాలనే ఉద్దేశంతో ఆదివారం తెల్లవారుజామున అత్త రుక్మవ్వ నిద్రిస్తుండగా.. ఆమెపై బండ రాయితో దాడి చేసిన అనంతరం అత్త మెడలోని బంగారు గుండ్లను, చెవి కమ్మలను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. రుక్మవ మృతి చెందిన విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సదాశివనగర్ సీఐ సంతోష్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం హత్యకు గల వివరాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మృతురాలు కోడలు రుక్మవ్వ పై అనుమానం రావడంతో మృతురాలు కుమార్తె కిష్టవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య.. అసలు కారణం ఏంటంటే



న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీ హిందూ గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. గత నాలుగు రోజుల క్రితం పాఠశాలలో జరిగిన కొన్ని సంఘటనలతో మనస్తాపానికి గురై పాఠశాలలోనే పురుగుల మందు సేవించినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న సిబ్బంది మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల జిల్లా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆమెను చేర్పించారు. అయితే నాలుగు రోజుల చికిత్స అనంతరం ఆదివారం విద్యార్థిని మృతి చెందింది. విద్యార్థిని ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అసెంబ్లీలో దుమారం.. పాడి కౌశిక్ రెడ్డికి పదవీ గండం?

**న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వైఖరిపై శాసనసభలో దుమారం చెలరేగింది. కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి అనుచితంగా ప్రవర్తించారని ఆయనపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. కడియం శ్రీహరి మాట్లాడుతుండగా కౌశిక్ రెడ్డి బెదిరించారని, గన్?తో కాల్చి పడేస్తానని కౌశిక్ చేయితో సైగల్ చేశారనే ఆరోపణలు రావడంతో కౌశిక్ రెడ్డి వీడియో పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పీకర్ ను కోరారు. కౌశిక్?రెడ్డిని ఎమ్మెల్యేగా బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సీరియస్: కౌశిక్ రెడ్డి తీరుపై ప్రభుత్వం సీరియస్ చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా అసెంబ్లీ సమావేశాల సమయంలోహెడ్ ఫోన్స్ విసిరి దాడి చేశారనే ఆరోపణలపై ప్రతిపక్ష సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేశారు. అనంతరం వీరు హైకోర్టును ఆశ్రయించగా వీరి సభ్యత్వాల రద్దు చెల్లదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. తాజాగా పాడి కౌశిక్ రెడ్డి విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతోంది అనేది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ కోరుతున్నట్లు పదవి నుంచి బర్తరఫ్ చేసే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## టీవీకే అభ్యర్థుల లిస్ట్ విడుదల 2 స్థానాల్లో పోటీ చేయనున్న విజయ్

మొదటి పేజీ తరువాయి

మా అభ్యర్థులు సామాన్య నేపథ్యం నుండి వచ్చిన వారు. వీరికి భారీ ఆస్తులు లేదా అధికారం లేదు, కానీ సామాన్యుల కష్టాలు తెలిసిన వారు" అని పేర్కొన్నారు. అనుభవం కంటే చిత్తశుద్ధి, బాధ్యత, ప్రజల పట్ల నిబద్ధత ముఖ్యమని, తాను స్వయంగా ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఎంపిక చేశానని ఆయన వివరించారు.

అవినీతి రహిత పాలన – ప్రధాన హామీలు

మిగతా పార్టీల ఎమ్మెల్యేల వలె తమ పార్టీ అభ్యర్థులు అవినీతిపరులు కాదని విజయ్ ఉద్ఘాటించారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయబోమని, మహిళా భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే మత్తు పదార్థాల రహిత తమిళనాడు నిర్మిస్తామని, కఠినమైన శాంతిభద్రతలను అమలు చేస్తామని వాగ్దానం చేశారు. టీవీకే అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నెలకు రూ.4000 భృతిని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉద్యోగాల భర్తీలో స్థానికులకే ప్రాధాన్యమిస్తామని, 75 శాతం ఉద్యోగాలను తమిళులకు ఇస్తామని తెలిపారు. యువతకు విద్యకోసం రూ.20లక్షలు ఆర్థికసహాయం అందిస్తామన్నారు. అలాగే తమిళనాడులో వాలంటీర్ వ్యవస్థను తీసుకొస్తామని తెలిపారు. సినిమావాళ్లు ఎన్నికల్లో గెలవలేరని విమర్శించారని, అలాంటివారికి తన గెలుపుతోనే సమాధానం చెప్తానన్నారు. ఈ ఎన్నికలు తనకూ, స్టాలిన్ సార్ కు మధ్య జరుగుతున్న ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య యుద్ధమని ఆయన అభివర్ణించారు.

## ఆత్మగౌరవ నినాదానికి 44 ఏళ్లు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

మొదటి పేజీ తరువాయి

అంతేకాదు మహిళల కోసం తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ, తెలుగు భాషను ప్రోత్సహించేందుకు తెలుగు విశ్వవిద్యాలయం, దేశంలో తొలిసారిగా ప్రత్యేక వైద్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. పటేల్, పట్వారీ వ్యవస్థల్ని రద్దు చేసింది కూడా టీడీపీ ప్రభుత్వమే. అందరికీ ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని కూడా స్థాపించారు.

చంద్రబాబు నాయకత్వంలో హైటెక్ విప్లవం

1995లో నారా చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలను చేపట్టిన తర్వాత టీడీపీ రూపురేఖలు మారిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ పటంలో నిలబెట్టిన 'హైటెక్ సిటీ' నిర్మాణం ఆయన దార్శనికతకు నిదర్శనం. జన్మభూమి, పొదుపు సంఘాల (డ్వాక్రా) బలోపేతం వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేశారు. అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు.

జాతీయ రాజకీయాల్లో కింగ్ మేకర్‌గా టీడీపీ

కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా, జాతీయ రాజకీయాల్లోనూ టీడీపీ కింగ్ మేకర్‌గా వ్యవహరించింది. ఎన్టీఆర్ హయాంలో నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో, అనంతరం చంద్రబాబు నాయకత్వంలో యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీయే ప్రభుత్వాల ఏర్పాటులో పార్టీ కీలక భూమిక పోషించింది. లోక్‌సభ స్పీకర్‌గా జి.ఎం.సి. బాలయోగి ఎంపిక కావడం, రాష్ట్రపతి అభ్యర్థుల ఎంపికలో కీలక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలుగువారి గళాన్ని ఢిల్లీ స్థాయిలో వినిపించింది.

నవ్యాంధ్ర నిర్మాణం – పార్టీకి కొత్త ఊపిరి

రాష్ట్ర విభజన తర్వాత 2014లో నవ్యాంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టి, అమరావతిని రాజధానిగా నిర్మించేందుకు కృషి చేశారు. అనేక ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ, ప్రస్తుతం 2024 ఎన్నికల తర్వాత మళ్ళీ కూటమి ప్రభుత్వంతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. యువనేత నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర ద్వారా పార్టీకి కొత్త ఊపిరి పోశారు. 44 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలు, అపజయాలను చూసినప్పటికీ, తెలుగు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ తన పయనాన్ని కొనసాగిస్తోంది.

## భార్యతో గొడవ.. అడ్డొచ్చిన అత్తను కిరాతకంగా చంపిన అల్లుడు



న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): మద్యం మత్తు మనిషిని పశువులా మార్చింది. సంసారంలో చెలరేగిన చిచ్చు చివరకు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న విషాద ఘటన నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలం కడమల గ్రామంలో చోటుచేసుకుంది. భార్యపై దాడి చేస్తుండగా అడ్డువచ్చిన అత్తను అల్లుడే కత్తితో పొడిచి కిరాతకంగా చంపాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. కడమల గ్రామానికి చెందిన సునీల్ అనే వ్యక్తికి కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి తన భార్యతో గొడవకు దిగాడు. మద్యం మత్తులో ఉన్న సునీల్ ఆవేశంతో ఊగిపోతూ భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడం ప్రారంభించాడు. ఇది గమనించిన కళావతి (సునీల్ అత్త) గొడవను ఆపడానికి ప్రయత్నించింది. తన కూతురిని కొట్టవద్దని, శాంతించాలని సునీల్‌ను బతిమాలింది. అప్పటికే ఫుల్లుగా మద్యం సేవించి ఉన్న సునీల్.. అత్తపై కత్తిపై కత్తితో విచక్షణారహితంగా దాడిచేశాడు. శరీరంలోని కీలక భాగాల్లో కత్తిపోట్లు తగలడంతో కళావతి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే కుప్పకూలిపోయింది.

కుటుంబ సభ్యులు, స్థానికులు ఆమెను కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ, గాయాలు బలంగా ఉండటంతో కళావతి ప్రాణాలు కోల్పోయింది. అత్తను చంపిన అనంతరం నిందితుడు సునీల్ అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు సునీల్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ట్రంప్‌కు బిగ్ షాక్.. దేశవ్యాప్తంగా 'నో కింగ్స్' భారీ నిరసనలు!

మొదటి పేజీ తరువాయి

అయితే, ఈ భారీ ప్రదర్శనలపై అగ్రరాజ్యం గట్టిగానే స్పందిస్తోంది. ఇవన్నీ కేవలం "వామపక్షాల కుట్ర" అని, ప్రభుత్వ వ్యతిరేక శక్తుల నిధులతో కృత్రిమంగా సృష్టించిన నిరసనలని వైట్ హౌస్ కొట్టిపారేసింది. వీటిని "హేట్ అమెరికా ర్యాలీలు" గా అభివర్ణిస్తూ, దేశ భద్రత కోసం తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుదోవ పట్టించడమే వీరి లక్ష్యమని ప్రభుత్వం ఆరోపిస్తోంది. నిరసనలు ఉధృతమవుతున్న నేపథ్యంలో, మే 1న దేశవ్యాప్త సమ్మె కు కూడా కొన్ని సంఘాలు పిలుపునివ్వడం ఇప్పుడు మరింత ఉత్కంఠ రేపుతోంది.

## సౌదీ ప్లాన్ అదుర్స్..పైప్ లైన్ ద్వారా రోజుకు 70 లక్షల బ్యారెళ్లు సప్లై

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా చమురు కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే తాత్కాలికంగా అమెరికా యుద్ధానికి బ్రేక్ వేసిన నేపథ్యంలో ఇప్పుడిప్పుడే చమురు సరఫరా కొనసాగుతోంది. అయినప్పటికీ అమెరికాకు సపోర్ట్ చేసిన దేశాల నౌకలను హోర్ముజ్ జలసంధి దగ్గర ఆపేస్తోంది ఇరాన్. ఈ తరుణంలో సౌదీ సరికొత్త ప్రయత్నానికి నాంది పలికింది.

హోర్ముజ్ జలసంధి సంక్షోభాన్ని ఎదుర్కునేందుకు పైప్ లైన్ ను ఉపయోగిస్తోంది. హోర్ముజ్ జలసంధి ప్రత్యామ్నాయమైన ఈస్ట్ వెస్ట్ పైప్ లైన్ ఫుల్ కెపాసిటీతో పనిచేస్తుందని తాజాగా అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఈ పైప్ లైన్ ద్వారా రోజుకు 70 లక్షల బ్యారెళ్లను సప్లై చేస్తోందని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ నుంచి క్రూడ్ ఆయిల్ ను పైప్ ద్వారా యెంబు పోర్టుకు తరలిస్తున్నారు. ఇక అక్కడి నుంచి ఎర్ర సముద్రం ద్వారా ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేస్తూ సక్సెస్ అవుతున్నారు.

## గంజాయి మత్తులో పోలీస్ సిబ్బందిపై యువకుల దాడి

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): మండలంలోని సంతులాల్ పోడు తండాలో శనివారం సాయంత్రం గ్రామంలో 100 కాల్ రావడంతో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. వాగ్వివాదాన్ని శాంతింప చేసే క్రమంలో, గంజాయి మత్తులో ఉన్న ఇద్దరు యువకులు పోలీస్ సిబ్బంది తమ విధులు నిర్వహణలో భాగంగా వీడియో తీస్తుండగా, వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అయితే మత్తులో ఉన్న యువకులు పోలీస్ సిబ్బందిని వీడియో తీస్తూ హల్చల్ చేశారు.

దీనిని అడ్డుకోబోయిన పోలీస్ సిబ్బందిపై వారు విచక్షణారహితంగా దాడి చేయడంతో, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, విజయ్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఈ సమాచారాన్ని ఎస్సై తిరుపతికి అందించగా, ఆయన హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే గంజాయి మత్తులో ఉన్న యువకులు అక్కడి నుంచి పారిపోయారు.

దీనితో గ్రామంలో వాగ్వివాదం చోటు చేసుకున్న కుటుంబ సభ్యులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎస్సై విచారణ చేపట్టారు. ఈ ఘటనపై ఎస్సై తిరుపతి వివరణ కోరగా, పోలీస్ సిబ్బందిపై దాడి జరిగిన ఘటనలో గ్రామానికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

## మండపం పైకప్పు కూలి భక్తురాలు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సమయపురం మారియమ్మన్ ఆలయం లో ఘోర ప్రమాదం జరిగింది. ఆలయ ప్రాంగణంలోని సన్నతి వీధి మండపం పై కప్పు ఒక్కసారిగా కుప్పకూలడంతో ఓ భక్తురాలు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మారియమ్మన్ దర్శనం కోసం తంజావూరు జిల్లా నుంచి వచ్చిన భక్తులు రాత్రి సమయంలో ఈ మండపంలో నిద్రిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తంజావూరుకు చెందిన నదియా (32) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. పైకప్పు శిథిలాల కింద చిక్కుకున్న మరో ఇద్దరిని గమనించిన తోటి భక్తులు వెంటనే స్పందించి వారిని రక్షించారు. సమాచారం అందుకున్న పోలీసులు 108 అంబులెన్స్ సాయంతో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మహాత్మా గాంధీ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై తిరుచ్చి జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమిత్ షాతో వెంకయ్యనాయుడు భేటీ.. అమరావతి బిల్లుపై చర్చ

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆదివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై కీలకంగా చర్చించారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ కు రాజధానిగా ప్రకటిస్తూ.. పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కోరుతూ ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిన బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని అమిత్ షాను కోరారు. 2015 అక్టోబర్ 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అప్పటి పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా ఉన్న తన చేతులమీదుగా అమరావతికి శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అమరావతి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం గురించి కూడా తెలిపారు. 2019లో రాష్ట్రంలో అధికారం మారిన తర్వాత నెలకొన్న పరిణామాలు, దానివల్ల ఎదురైన ఇబ్బందులను వివరించారు. భవిష్యత్తులో రాజధాని విషయంలో అలాంటి పరిస్థితులు ఎదురవ్వకుండా కేంద్రప్రభుత్వం పరంగా వెంటనే పార్లమెంట్ బిల్లు పెట్టి ఆమోదించాలని కోరారు. ఇందుకు అమిత్ షా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అమరావతికి సంబంధించి మంత్రిత్వశాఖ నుంచి అన్నీ క్లియర్ అయ్యాయని, కేబినెట్ లో ప్రవేశపెట్టి ఆమోదించడం ఒక్కటే మిగిలిందని అమిత్ షా తనతో చెప్పినట్లుగా సన్నిహిత వర్గాలకు తెలిపారు. ఇచ్చినమాట ప్రకారం అన్నీ పూర్తిచేస్తామని హామీనిచ్చారు.

## నా సొంత భూమిని కేటీఆర్ వదల్లేదు.. సభలో ఓపెన్ అయిపోయిన దానం

న్యూస్ డెస్క్, 29 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాజకీయంలో మైనింగ్ మంటలు రేగాయి. అసెంబ్లీ వేదికగా మైనింగ్, ఇసుక అక్రమ రవాణాపై అధికార, విపక్షాల మధ్య రచ్చ పీక్స్ కు చేరింది. ఈ క్రమంలో ఆదివారం శాసనసభలో ఇరు పక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగగా కేటీఆర్ పై ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయంలో వేల ఎకరాల భూ కుంభకోణం జరిగిందని దానం ఆరోపించారు. అంతే కాదు మా సొంత భూమిని సైతం కేటీఆర్ వదల్లేదని ఆయన చేసిన పనికి మా బాధ ఎవరికి చెప్పుకోలేక ఆ రోజు నోరు మూసుకు కూర్చున్నామని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. నా తండ్రి కష్టార్జితమైన మా సొంత భూమిని కేటీఆర్ ఓ ప్రైవేట్ కంపెనీకి అప్పగించారని హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన మేము మౌనంగా ఉండిపోవాల్సిన దయనీయమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయంలో తన వద్ద ఆధారాలు ఉన్నాయని కావాలంటే రికార్డులు చూయిస్తానన్నారు. మేమెంత నష్టపోయామో మాకు తెలుసు. మా బాధలు ఎవరికి చెప్పుకోలేకపోయామన్నారు. ఈ భూకుంభకోణాలపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు.

# మరణించిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం



యాదాద్రి భువనగిరి, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన వట్టిపల్లి రాములమ్మ, గుండేటి సుభద్ర, బిల్ల లావణ్యలు మరణించగా, వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మరియు ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ద్వారా వచ్చే బియ్యాన్ని కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కుటుంబాల పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పద్మశాలి సంఘం, కురుమ సంఘం, రజక సంఘం ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## -గుండు వెంకటనర్సు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



మోత్కూర్, 29 మార్చి (క్రాంతి న్యూస్): రైతులు పండించిన వరి ధన్యాన్ని కొనుగోలు చేసేందుకు సహకార సంఘాలు, ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించే దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం రోజున ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ..రైతులు అరుకాలం కష్టపడి పండించిన వరి పంట చేతికివచ్చి, వరికోతలు ప్రారంభమైనప్పటికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో కాలయాపన చేస్తుండటంతో, ప్రైవేటు వ్యాపారులు వే బిడ్జిలను ఏర్పాటు చేసుకొని కారుచౌకగా దాన్యాన్ని కొనుగోలు చేసెందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులు వారి చేతిలో దోపిడీకి గురికాకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు దాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నకిలీ విత్తనాలు విక్రయించే కంపినీలు, డీలర్లపై పీడీయాక్ట్ నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించాలని కోరారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్





ఖమ్మం , 29 మార్చి (క్రాంతి న్యూస్): ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నేడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, మృతి చెందిన పలువురు కుటుంబాలను పరామర్శించారు. తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మోరంపూడి సత్యనారాయణ గారి దశ దిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మధిర పట్టణంలో ఇటీవల కన్నుమూసిన టీడీపీ సీనియర్ నాయకులు గంజి నారాయణరావు గారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరమర్శించినారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, కరుమురి వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు కట్టా కృష్ణార్జున రావు, కామినేని శ్రీనివాసరావు, మోరంపూడి ప్రసాద్, దుగ్గిదేవర వెంకట లాల్, మొండితోక జయకర్, వాసిరెడ్డి నాగేశ్వర రావు, రంగిశెట్టి కోటేశ్వర రావు, చుంచు విజయ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షర మాల

## - మహిళల అక్షరాస్యతకు వెలుగుదారి



నారాయణ పేట్, 29 మార్చి (క్రాంతి న్యూస్): గుండుమాల్, కోస్గి మండలాలు గ్రామీణ మహిళల అక్షరాస్యతను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "అమ్మకు అక్షర మాల" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్.ఐ.ఓ.ఎస్) ఆధ్వర్యంలో "ఉల్లాస్" కార్యక్రమం కింద ఈ ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు చదవడం, వ్రాయడం, సంతకం చేయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలతో పాటు బ్యాంకు లావాదేవీలు నిర్వహించడం, నగదు లెక్కించడం వంటి విషయాల్లో స్వయం సమర్థత కల్పించడం. ఇందుకోసం గత నాలుగు నెలలుగా రాత్రి బడులు నిర్వహిస్తూ వాలంటీర్ల ద్వారా మహిళలకు విద్యాబోధన చేస్తున్నారు. గుండుమాల్ మరియు కోస్గి మండలాల్లో ఉల్లాస్ పరీక్షలు నిర్వహించగా, మొత్తం 790 మంది మహిళలు పరీక్ష రాయాల్సి ఉండగా, సుమారు 80 శాతం హాజరై పరీక్షలు రాశారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన మహిళలకు 3వ తరగతి సమాన సర్టిఫికెట్‌ను కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట్ జిల్లా కోఆర్డినేటర్లు నర్సింహాచారి, రఘునాథ్ హాజరయ్యారు. వీరితో పాటు ఏపీఎం సాయన్న, సీసీ నర్సిములు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు స్వయం ఆధారితంగా ఎదగడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం

## - జఫర్‌గఢ్‌లో నిరసన, దిష్టిబొమ్మ దహనం



జఫర్‌గఢ్, 29 మార్చి (క్రాంతి న్యూస్): స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలతో జఫర్‌గఢ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఆందోళన చేపట్టారు.మండల ప్రధాన చౌరస్తాలో భారీగా కూడిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆయన దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య మాట్లాడుతూ,రాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ నాయకుడైన కడియం శ్రీహరిపై అసెంబ్లీ వేదికగా అవమానకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు.ప్రజాప్రతినిధులు సభలో సంయమనం పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.అలాంటి వేదికపై వ్యక్తిగత దూషణలు చేయడం సరైంది కాదని అన్నారు.పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ,కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ విలువలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు.వెంటనే ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని,కడియం శ్రీహరికి నిరభ్యంతరంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సర్పంచ్ కుల్లా మోహన్ రావు,కాంగ్రెస్ నాయకులు అన్నెబోయిన బిక్షపతి,కట్టా మనోజ్ రెడ్డి,అన్నెపు అశోక్,మారెపల్లి ప్రభాకర్,తాటికాయల రాజేందర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

# వ్యాపార నిర్వహణతో ఆర్థిక అభివృద్ధి



నారాయణపేట, 29 మార్చి (క్రాంతి న్యూస్): గుండుమాల్ మండల కేంద్రంరైతు వేదిక లో భారత ప్రభుత్వం ఎం. ఎస్. ఎం. ఇ. మంత్రిత్వశాఖ వారి ఆధ్వర్యంలోని ఎం. ఎస్. ఎం. ఇ. డెవలప్మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస్ బాలానగర్ హైదరాబాద్ వారి సౌజన్యం తో అవార్డు ఎన్. జీ. ఓ.సహకారం తో గుండుమాల్ మండల కేంద్రంలో నిరుద్యోగ యువత కు ఎం. ఎస్. ఎం. ఇ. పథకాల గురించి అవగాహన . కార్యక్రమునిర్వహించ నైనది ఈ కార్యక్రమం లో, కేంద్ర మరియు తెలంగాణ రాష్ట్ర పథకముల గురించి, బిజినెస్ ప్రారంభం/నిర్వహణ కొరకు కావలసిన డాక్యుమెంట్స్ లోన్ అప్లై ప్రొసీజర్ గురించి , మార్కెటింగ్ , మరియు నెట్వర్కింగ్ ఇతర సంబందిత విషయముల గురించి తెలుపుతూ. ఉద్యోగాలు చేసే స్థాయి నుండి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా వ్యాపారాలు నిర్వహించాలని యువత కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షణ్ముఖ చారి-జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ -నాబార్డ్, గురుస్వామి-అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. ఎస్. ఎం. ఇ. హైదరాబాద్, డా.బి వెంకటయ్య, ఉమ్మడి జిల్లా ట్రైనింగ్ మేనేజర్,భాస్కర్-తహశీల్దార్, వేణుగోపాల్ రెడ్డి-ఎంపీడీఓ, అంజియాదవ్,చైర్మన్ ఏ. కె.ఫౌండేషన్, శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్. వార్డ్ మెంబర్ లు రమేష్ బాబు, బందేరి కృష్ణ, ఆమ్లికుంట్ల వెంకటయ్య, తిర్మల్, శివ, రామకృష్ణ, అజీమ్,పార్వతి రెడ్డి,కొండన్న, రాజు, సురేష్ వివిధ గ్రామాల నుండి యువత పాల్గొన్నారు.

# ఏదులపురం మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించి, ఉద్యోగుల రుణం తీర్చు కుంటాం

## చైర్ పర్సన్ పోకబత్తిని అనిత

## అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడండి

## పిలుపునిచ్చిన రవి మారుత్.




ఖమ్మం/ఏదులాపురం, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఉద్యోగ ఉపాధ్యాయ కమిషనర్ వెల్ఫేర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఉద్యోగులు ఇక్కడ తమ సమస్యల కోసం ఐక్యతగా ఏర్పడటం ఆనందంగా ఉందని, వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని వారు కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం పై రవి మారుతి మాట్లాడుతూ, అమెరికా ప్రపంచంలో పెత్తందారీ విధానాన్ని కొనసాగిస్తుందని అనేక దేశాలను కబళించి సామ్రాజ్యాన్ని విస్తరించుకోవటానికి ప్రయత్నిస్తుందని, అమెరికా ప్రజలకు ఇచ్చిన హామీలను, నెరవేర్చలేక యుద్ధాలు చేస్తుందని, వేల మంది అమాయక ప్రజలు బలి అవుతున్నారని లక్షల కోట్ల రూపాయల ధనం వృధా అవుతుందనీ , అందరికీ ఆమోదయోగ్యమైన ఐక్యరాజ్యసమితి ఉండగా పెట్రోలియం ఉత్పత్తి చేస్తున్న దేశాలలో జోక్యం చేసుకుని, తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. అలాగే భారతదేశము తటస్థ విధానాన్ని అవలంబించడం సరైనది కాదని, ఇలాంటి విధానం రేపు మనకు కూడా నష్టదాయకంగా ఉంటుందని, మనలను రక్షించడానికి కూడా మరెవరు రారని, స్పష్టమైన వైఖరిని కలిగి ఉండి అమెరికన్ సామ్రాజ్యవాదంను ఖండించాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమమే కాకుండా సామాజిక స్పృహ కలిగి ఇలాంటి సెమినార్లు ఏర్పాటు చేసిన ఉద్యోగుల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్ లు బుర్ర మహేష్, కడువ నవీన్, వెంపటి ఉమారాణి, దండి రంగారావు, దండి శ్రీజ, దివ్య, వెంకటరెడ్డి, బి.భాస్కర్, బి.ప్రసాద్ పూల్ చంద్,అసోసియేషన్ నాయకులు విజయ్, ఎర్ర మల్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, భూక్య శోభన్ నాయక్, శంకర్, కిషన్ నాయక్ , రాములు నాయక్, గంధసిరి మల్లయ్య, సాయిబాబా , దేవయ్య, పెరుమాళ్ళపల్లి శ్రీనివాస్, వెంకటరమణ, వీరన్న , మల్లికార్జున్, రాణి, ఎస్ వెంకటేశ్వరరావు, టి.శ్రీనివాసరావు, పుల్లయ్య, మధుకర్ రెడ్డి, పి.వెంకటేశ్వరరావు, లచ్చు నాయక్, హరికిషన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రామాలయ అభివృద్ధి కి నిధులు కేటాయింపుకి కృషి చేసిన పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్పర్సన్ అనిత


ఖమ్మం, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఆదివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి రాష్ట్ర ప్రజలకి చేస్తున్న అనేక సంక్షేమ పథకాలే కాకుండా, నిన్న తెలంగాణ లో ఎంతో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారాముల దేవస్థానానికి 321 కోట్ల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి కి శ్రీకారం చుట్టింది.అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా లో గల ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు లు, ఆలయ అభివృద్ధి కొరకు, నిధుల కేటాయింపులో ముఖ్య భూమిక పోషించి నిధులు మంజూరు చేపించినందుకు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి మరియు మంత్రుల చిత్రపటానికి పాలభిషేకం చేసిన, ఏదులాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ పోకబత్తిన అనిత.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి అనేది రాష్ట్ర ప్రజలు నోచుకోలేదు, ఆలయాల అభివృద్ధి అనేది కూడా కుంటుపడేసారు, మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల కి ఇచ్చిన హామీలతో పాటు



కొత్త గా చాలా అభివృద్ధి సంక్షేమ పనులు చేస్తూవస్తుంది. తెలంగాణ తలమానికం అయిన భద్రాచలం రామాలయ అభివృద్ధి కి నిధులు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపే రాష్ట్రం గెలుపు

## 44వ ఆవిర్భావ వేడుకల్లో సీఎం చంద్రబాబు



ఏపీ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): తెలుగునాట రాజకీయ యవనికపై ఒక ప్రభంజనంలా ఉద్భవించిన తెలుగుదేశం పార్టీ నేడు 44వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని రాజధాని అమరావతిలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన ఈ ప్రస్థానంలో పార్టీ ఎన్నో చారిత్రాత్మక విజయాలను నమోదు చేయడమే కాకుండా, ఎన్నెన్నో సంక్షోభాలను, కుట్రలను ధీటుగా ఎదుర్కొని నిలబడిందని ఆయన గుర్తుచేశారు. టీడీపీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ప్రతి తెలుగువాడి గుండె చప్పుడు అని, రాష్ట్రాభివృద్ధికి అది ఒక ఇంజిన్ లాంటిదని చంద్రబాబు ఉద్వేగభరితంగా ప్రసంగించారు.

పార్టీ ఉనికిని కాపాడటంలో కార్యకర్తలు చేసిన త్యాగాలను ముఖ్యమంత్రి కొనియాడుతూ, టీడీపీ ఈ స్థాయిలో ఉందంటే అది లక్షలాది మంది కార్యకర్తల ప్రాణత్యాగాలు, ఆస్తుల నష్టాలు , వారి నిరంతర శ్రమ వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో (2019-24) పార్టీని ఫినిష్ చేస్తామని కంకణం కట్టుకున్న వారే నేడు రాజకీయంగా కనుమరుగయ్యారని, పసుపు జెండాను అంగుళం కూడా ఎవరూ కదిలించలేరని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా తనపై జరిగిన అలిపిరి హత్యాయత్నం నుండి మొదలుకొని, ఇటీవలి జైలు జీవితం వరకు ఎదురైన సవాళ్లన్నీ కార్యకర్తల అండతోనే అధిగమించగలిగానని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని నేతలకు పార్టీలో చోటు లేదని, సమర్థంగా పనిచేసే వారికే భవిష్యత్తులోనూ గుర్తింపు ఉంటుందని మంత్రులు, ఎమ్మెల్యేలకు కఠిన హెచ్చరిక జారీ చేశారు. కార్యకర్తల సంక్షేమ బాధ్యతను నారా లోకేష్ చూస్తారని, ట్రస్ట్ ద్వారా వారి పిల్లల చదువులకు, కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు తన వైఖరిని మరోసారి కుండబద్దలు కొట్టారు. "అమరావతి దేవతల రాజధాని, అందుకే కొందరు రాక్షసులకు ఇది నచ్చలేదు" అంటూ పరోక్షంగా గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇకపై రాష్ట్రంలో మూడు ముక్కలాటలు ఉండవని, 'ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని' అనే సూత్రంపైనే తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తేల్చి చెప్పారు. 2028 ఆగస్టు నాటికి అమరావతిలో ప్రధాన నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి, స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగానే ప్రారంభిస్తామని ఒక చారిత్రాత్మక గడువును ప్రకటించారు. అమరావతిని ఫ్యూచర్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని, రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగం వృధా పోదని ఆయన హామీ ఇచ్చారు.

ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను ఇప్పటికే 'సూపర్ హిట్' చేశామని చంద్రబాబు తెలిపారు. సామాజిక పెన్షన్లను దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెంచామని, విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా కూడా పెంచకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. 6.28 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం ద్వారా యువతకు భరోసా ఇచ్చామన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సీట్లు 50 శాతం పెరుగుతాయని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయని, దీనివల్ల పార్టీలో కొత్త నాయకత్వానికి పెద్దపీట వేస్తామని వెల్లడించారు. టీడీపీ బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుందని, వచ్చే అన్ని ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమిని గెలిపించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని పిలుపునిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## డాక్టర్ కుటుంబం ఆత్మహత్యాయత్నం.. భార్య, మూడేళ్ల చిన్నారి మృతి



ఏపీ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): : ఏపీలోని పల్నాడు జిల్లాలో దారుణం జరిగింది. ఓ డాక్టర్ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా భార్య, మూడేళ్ల చిన్నారి మృతి చెందిన విషాదఘటన నరసారావుపేట లాడ్జిలో జరిగింది . నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన గోపి , భార్య శంకరకుమారి(30) భార్య భర్తలు. వీరికి మూడేళ్ల చిన్నారి మౌనిక ఉంది.

వీరు భోపాల్ ఎయిమ్స్ ఆస్పత్రి లో గోపి వైద్యుడిగా , శంకరకుమారి నర్సుగా పనిచేస్తున్నారు. రాత్రి భోపాల్ నుంచి నరసరావుపేట వచ్చిన గోపీ కుటుంబం లాడ్జీలో దిగారు. ఆదివారం గది నుంచి బయటకు రాకపోవడంతో అనుమానించిన లాడ్జీ సిబ్బంది తలుపులు బద్దలు కొట్టి చూడగా తల్లి, కుమార్తె మృతి చెంది ఉండడం, భర్త ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండడంతో పోలీసులకు సమాచారం అందించారు.

పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితి విషమంగా ఉన్న గోపిని ఆసుపత్రికి తరలించారు. మత్తు ఇంజెక్షన్ చేసుకుని ఆత్మాహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పారిపోయిన ద్రోహి.. వ్యతిరేకి..!




ఏపీ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): చారిత్రాత్మక అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించేందుకు జరిగిన చర్చకు రాకుండా పారిపోయిన ద్రోహి జగన్ పార్టీ నడిపే హక్కు లేదని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలంలో పెదలంక, కనకాయలంక గ్రామాల్లో 23.64 కోట్లతో చేపట్టే, రెండు బ్రిడ్జిల పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి రామానాయుడుకు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. నిలువెత్తు గజమాల వేసి అభిమానాన్ని చాటుకున్నారు. కొందరు మరింత ఉత్సాహంతో జై నిమ్మల అంటూ ఎత్తుకున్నారు కూడా. పండుగ వాతావరణ లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు కనకాయలంక కాజ్వే వద్ద 22 కోట్లతో తలపెట్టిన వంతెన మంత్రి రామానాయుడు వల్లే సాధ్యపడిందని, ఎన్నో ఏళ్ల నాటి కల తీరబోతుందని ఆనందం వ్యక్తం చేశారు.

అభివృద్ధి, సంక్షేమం పరుగులు

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతున్నాయి అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీల కలయిక వల్ల మాత్రమే నన్నారు. కనకాయలంక, పెదలంక గ్రామ ప్రజలకు వరద కష్టాలు శాశ్వతంగా తొలగించేలా, కాజ్వే వద్ద వంతెనల నిర్మాణం చేస్తున్నామన్నారు.వైసీపీ ప్రభుత్వంలో వరదలు, తుపాన్ల వంటి పరిస్థితుల్లో భాదితులకు ఎటువంటి సాయం అందలేదని, నేడు కూటమి ప్రభుత్వంలో ఇంటి గడప ముందుకు వరద నీరు రాకుముందే సాయం అందించామన్నారు.

వరదల సమయంలో..

వరదల సమయంలో పశువులకు పశుగ్రాసాన్ని సైతం అందించామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి వందలాది కోట్ల రూపాయలు తీసుకువచ్చానని, గోదావరి లంక గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చామని తెలిపారు. గోదావరి ఏటిగట్టు పటిష్ట కు 18 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయన్నారు.

రాజకీయ నాయకుడిగా కాకుండా..

రాజకీయ నాయకుడిగా కాకుండా క్రిమినల్ నాయకుడిగా జగన్ ఆలోచనలు ఉన్నాయన్నారు. అమరావతి కాదు మూడు ముక్కలు అంటూ, ఐదేళ్ల కాలంలో మూడు ఇటుకలు పెట్టలేదన్నారు. అమరావతి రాజధాని అని 151 స్థానాలు వచ్చాక మూడు ముక్కల ఆట ఆడాడన్నారు. నాడు మూడు రాజధానులు అంటూ మూడుముక్కలాట ఆడి, ప్రజలను ముప్పుతిప్పలు పెట్టాడని, గవర్నర్ ప్రసంగానికి హాజరైన జగన్, అమరావతి రాజధాని చట్టబద్ధత కల్పించే తీర్మాన సభకు రాకపోవడం, ఎప్పటికీ అమరావతి రాజధానికి వ్యతిరేకి అనే ప్రజలకు అర్థమవుతుందన్నారు.

అమరావతి రాజధానికి ఆమోదయోగ్యం తెలిపి, అధికారంలోకి వచ్చాక ప్లేట్ పిరాయించడం జగన్ దగా కోరు విధానాలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు. .

## కూటమి ఐక్యతే రాష్ట్రానికి శ్రీరామరక్ష డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఏపీ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): రాష్ట్ర అభివృద్ధికి కూటమి ఐక్యతే అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఒక ప్రకటన విడుదల చేశారు. విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు గారు 'తెలుగు జాతి ఆత్మగౌరవం' అనే మహోన్నత ఆశయంతో స్థాపించిన ఈ పార్టీ, ఉమ్మడి రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక అద్భుత అధ్యాయాన్ని లిఖించిందని ఆయన స్మరించుకున్నారు. నాలుగు పదుల కాలంగా ప్రజాక్షేత్రంలో అజేయంగా నిలవడంలో టీడీపీ చూపిన పోరాట పటిమ సామాన్యమైనది కాదని పవన్ అభిప్రాయపడ్డారు.

అపార అనుభవంతోనే ముందడుగు

పార్టీ ప్రయాణంలో ఎదురైన ఎన్నో కఠిన సవాళ్లను, సంక్షోభాలను నారా చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో సమర్థవంతంగా అధిగమించారని పవన్ కొనియాడారు. క్లిష్ట సమయాల్లో ఆయన ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు కార్యకర్తల్లో కొండంత ధైర్యాన్ని నింపాయని పేర్కొన్నారు. కేవలం రాజకీయాలే కాకుండా, రాష్ట్ర పురోగతిని, ప్రజల బాగును కాంక్షిస్తూ చంద్రబాబు పార్టీని నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.

కూటమి ఐక్యతే రాష్ట్రానికి శ్రీరామరక్ష

తెలుగు రాష్ట్రాల అభివృద్ధి పథంలోనూ, ప్రజల పక్షాన నిలబడి పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని పవన్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు, అభివృద్ధి కేవలం కూటమి ఐక్యతతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఇదే స్నేహాన్ని, సమన్వయాన్ని భవిష్యత్తులోనూ మరింత బలోపేతం చేసుకుంటూ రాష్ట్ర శ్రేయస్సు కోసం కలిసి అడుగులు వేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




ఏపీ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను, బదిలీ చేసింది. ఏపీఈడీబీ సీఈవోగా సగిలి షణ్మోహన్‌ను నియమించింది. ఏపీఐఐసీ ఎండీగా ఎఎస్ దినేష్‌కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా సాయికాంత్ వర్మను ,విశాఖ జిల్లా కలెక్టర్‌గా అభిషిక్త్ కిషోర్‌ను నియమించింది. కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఎంఎన్ హరేందిర ప్రసాద్, అల్లూరి జిల్లా కలెక్టర్‌గా టి.నిశాంతిని, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా తమీమ్ అన్సారియాను కూటమి ప్రభుత్వం నియమించింది .

## కొత్తరోడ్డు వద్ద భారీగా పేలిన సిలిండర్లు..!



ఏపీ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): విశాఖపట్నం కొత్తరోడ్డు సమీపంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్క్రాప్ గోడౌన్‌లో చెలరేగిన మంటలు క్షణాల్లోనే పక్కనే ఉన్న ఇతర స్క్రాప్ దుకాణాలకు విస్తరించాయి. దుకాణాల్లో భారీగా నిల్వ ఉన్న పాత సామాగ్రి కారణంగా మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాద తీవ్రతను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.

స్క్రాప్ గోడౌన్లలో పేలిన సిలిండర్లు

అయితే స్క్రాప్ గోడౌన్లలో ఉన్న గ్యాస్ సిలిండర్లు ఒక్కొక్కటిగా పేలడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పేలుళ్ల ధాటికి మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ కమ్మేసింది. ప్రస్తుతం ఐదు అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు మరింత వ్యాపించకుండా ఆర్పేందుకు గంటల తరబడి పోరాటం చేశారు.

తీవ్ర భయాందోళనలు

ఈ అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి అతి సమీపంలోనే ఒక పెట్రోల్ బంక్ ఉండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఒకవేళ మంటలు బంక్ వరకు పాకితే భారీ విస్ఫోటనం జరుగుతుందన్న ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు ముందస్తు జాగ్రత్తగా ఆ ప్రాంతంలో రాకపోకలను నిలిపివేసి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## కరుడుగట్టిన రిమాండ్ ఖైదీ.. పోలీసుల కళ్లు కప్పి పరారీ



ఏపీ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంతర్రాష్ట్ర నేరస్థుడు భీముడు అజిత్ కుమార్ పోలీసుల కళ్లు గప్పి పరారవ్వడం సంచలనంగా మారింది. నాలుగు రాష్ట్రాల్లో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న అజిత్ కుమార్‌ను తెనాలి పోలీసులు అరెస్ట్ చేసి రేపల్లె సబ్‌జైలుకు తరలించారు. అయితే అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. శనివారం ఆసుపత్రిలోని ఏసీ కాలేజీ గేటు ద్వారా అజిత్ కుమార్ తప్పించుకున్నట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు గుర్తించారు.

ఈ ఘటనపై సీరియస్ అయిని ఎస్పీ వకుల్ జిందాల్ విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఏఆర్ పోలీసులను సస్పెండ్ చేశారు. నేరస్థుడి పట్ల కట్టుదిట్టమైన భద్రత కల్పించడంలో విఫలమైనందువల్లే ఈ పరారీ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం తప్పించుకున్న ఖైదీ కోసం పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి

### అసెంబ్లీలో తనపై నమోదు చేసిన అక్రమ మైనింగ్ కేసులపై మద్దతుగా మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపిన జిఎంఎస్ఆర్ ద



పటాన్ చెరు, 29 మార్చి (క్రాంతి న్యూస్): అక్రమ మైనింగ్ పేరుతో తనపైన కేసులు నమోదు చేసి అర్ధరాత్రి అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని రాష్ట్ర అసెంబ్లీలో కడిగి పారేసి.. తనకు మద్దతుగా మాట్లాడిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ని శనివారం సాయంత్రం హైదరాబాదులోని ఆయన నివాసంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జి ఎం ఎస్ ఆర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలకు ఒక న్యాయం.. అధికార పక్షానికి మరో న్యాయం అందిస్తూ.. ద్వంద వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పటాన్చెరు నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే జిఎంఆర్ హ్యాట్రిక్ విజయాన్ని జీర్ణించుకోలేని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ అక్రమంగా కేసులు బనాయిస్తూ మానసిక వేదనకు గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం నిప్పులాంటిదని.. ఏదో ఒక రోజు నిజం బయటపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు ప్రజలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి, బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వానికి పట్టం కట్టినప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. తమ కుటుంబానికి సంపూర్ణ మద్దతు అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ డివిజన్లో ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి, 29 మార్చి (క్రాంతి న్యూస్): బాలాజీ నగర్ లో నందమూరి సుహాసిని యువసేన అధ్యక్షులు. బాలాజీ నగర్ 250 డివిజన్ టిడిపి అధ్యక్షులు. మల్కాజ్గిరి పార్లమెంటు హడ్ హక్ కమిటీ సభ్యులు హరి. సురేష్ ఆధ్వర్యంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బాలాజీ నగర్ విజయ దుర్గ టిఫిన్ సెంటర్ నుండి భారీ ర్యాలీగా వెళ్లిన టిడిపి నాయకులు టిడిపి జెండాను ఎగరవేసి టపాసులు కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు తదుపరి ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హరి సురేష్ మాట్లాడుతూ 'సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు' అన్న నినాదంతో 1982లో ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ నేడు 44వ వసంతంలోకి అడుగుపెట్టింది అన్నారు. తెలుగు జాతి కీర్తి పతాకల్ని, తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎగురవేసిన మహా నాయకుడు అన్న నందమూరి తారక రామారావు అన్నారు ఎన్నో చారిత్రక ఘట్టాలకు, సవాళ్లకు, సంక్షోభాలకు సైతం కేంద్ర స్థానంగా నిలిచి తెలుగువాడి సత్తా ఏంటో చూపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని. అలాంటి తెలుగుదేశం పార్టీని తెలంగాణలో లేదు రాదు అంటున్నవారికి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటో చూపిస్తామని హరి సురేష్ అన్నారు. ఈ వేడుకలలో హరి సురేష్. అరూప్. ఆలం శివ. సుబ్బారావు బాచిన. శ్రీరాములు యాదవ్. వేముల వెంకటేశ్వరరావు. ఆంజనేయులు. సులేమాన్. వెంకటరత్నం. నాగేశ్వరరావు. ప్రవీణ్. కిరణ్ .నిమ్మగడ్డ గోపి. ప్రణీత్. శివ .వెంకట్ .కోటి. గంటా శ్రీనివాసరావు. సుభాష్. సాఫ్ట్వేర్ వెంకట్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకం ఇన్స్పెక్టర్ శ్రీహరి

ఖమ్మం/ సత్తుపల్లి, 29 మార్చి (క్రాంతి న్యూస్): ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీ హరి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్" ప్రత్యేక కార్యక్రమం ద్వారా.సురక్షితంగా గమ్యం చేరడం. ప్రాణాలతో ఉండటం అనే లక్ష్యంతో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్, సీట్బెల్ట్ ప్రాముఖ్యతపై సత్తుపల్లి లోని జెవిర్ కాలేజ్ లో వాకార్స్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని, ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు.



## కెపిహెచ్బి లో ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి, 29 మార్చి (క్రాంతి న్యూస్): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కేపిహెచ్బి లోని జేఎన్టీయూ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కెపిహెచ్బి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు టిడిపి మల్కాజ్గిరి పార్లమెంటు హడ్ హక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి హాజరై టిడిపి నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేసి. జోహార్ ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్. జై తెలుగుదేశం జై తెలుగుదేశం అంటూ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. తదుపరి బాటసారిలకు మజ్జిగ సీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని 1982 మార్చి 29న స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించి ఎనిమిది నెలల్లోనే దేశంలో తిరుగులేని శక్తిగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మట్టికరిపించి అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. అంతేకాకుండా ఎన్నో సవాళ్లను సంక్షోభాలను ఎదుర్కొని ఇప్పటికీ ఎదురులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ నిలబడిందన్నారు. అటువంటి పార్టీని కొందరు తెలంగాణలో లేదు రాదు అంటూ హేళన చేస్తున్నారని అటువంటి వారికి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సత్తా చూపిస్తామన్నారు. ఈ వేడుకలలో ఉప్పల పద్మా చౌదరి. అట్లూరి దీపక్ చౌదరి. షేక్ సత్తార్. కొల్లూరి శ్రీను. కాకర్ల గోపి. చంద్రావు. లక్ష్మీనారాయణ. ఆనందరావు. రామకృష్ణ. మదన్మోహన్. రాజేష్. పవన్ మార్ని. హరింద్ర. పొట్లూరి రామకృష్ణ. చెరుకూరి రవి. రమాదేవి. రేఖ. వీజీఎస్ చౌదరి. మరియు టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు సదస్సును జయప్రదం చేయండి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్



గీసుకొండ, 29 మార్చి (క్రాంతి న్యూస్): వంచనగిరి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశం బెంబిరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు పండించిన పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పూర్తిస్థాయిలో అమ్ముకునే పరిస్థితి లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని ప్రకటించినప్పటికీ, అవి పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని అన్నారు. దీని కారణంగా ప్రతి క్వింటాల్కు రూ.400 నుండి రూ.500 వరకు నష్టం వాటిల్లుతూ, ఎకరానికి సుమారు రూ.20,000 వరకు రైతులు నష్టపోతున్నారని వివరించారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చొరవ తీసుకుని కొనుగోలు కేంద్రాలను పెంచి, ఎలాంటి షరతులు లేకుండా మొక్కజొన్నను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ, మార్చి 31న వరంగల్ నగరంలోని అబ్బని కుంట రైతు భవనంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సదస్సుకు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ తదితర మేధావులు హాజరవుతారని పేర్కొన్నారు. రైతులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మోకిడే పేరయ్య, గ్రామ రైతులు యాదగిరి, నర్సింగరావు, ఎండి బషీర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5 నుంచి మీనావోలు లో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఖమ్మం, 29 మార్చి (క్రాంతి న్యూస్): జిల్లాలోని మధిర నియోజకవర్గం పరిధిలో గల ఎర్రుపాలెం మండలంలోని, మీనవోలు గ్రామంలో ఏప్రిల్ 5 నుంచి, స్థానిక పిల్లిబోస్ గ్రౌండ్ లో ముస్లి ఐక్య సంఘం ఆధ్వర్యంలో, అంతర్ రాష్ట్రీయ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించనున్నట్లు, ఆదివారం ఒక ప్రకటనలో ముస్లి ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్. ముజాహిద్ ఇషాతీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.హుస్సేన్ సాహెబ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడాకారులకు, క్రీడా అభిమానులకు ఈ టోర్నమెంట్ లో హాజరు కావాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించేందుకు గాను ఎంట్రీలు పంపవలసిన ఆఖరి తేదీ ఏప్రిల్ 3 కాగా అదే రోజు సాయంత్రం 6 గంటల లోపు ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించి నమోదు చేసుకోవాలని వారు సూచించారు. టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమానంగా రూ.75 వేలు, రన్నరప్ కు రూ.50 వేలు ఇవ్వడంతో పాటు సెమీ ఫైనల్ కు చేరుకునే ప్రతీ జట్టుకు రూ.10వేలు బహుమతిగా అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ (మీనవోలు) స్థల దాత పిల్లిబోస్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు ప్రకటిస్తూ, రిజిస్ట్రేషన్ సమయంలో పూర్తి నిబంధనల గురించి వివరిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్: 991294641, 9063531748, 9010828776, 7995945346 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## జాతీయ లోక్ అదాలత్తో ప్రజలకు త్వరిత న్యాయం

### జిల్లా వ్యాప్తంగా 3890 కేసుల పరిష్కారం

### జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్




సూర్యాపేట, 29 మార్చి (క్రాంతి న్యూస్): ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యం జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.ఈ నెల 28-03-2026 న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన, జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా, కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో, విశేష ఫలితాలు సాధించబడినవి. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా, ఈ లోక్ అదాలత్ నిర్వహించబడింది. సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మొత్తం 3890 కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ఎంవీ యాక్ట్, డీడీ కేసులు : 1845, ఇ పెట్టీ కేసులు 1463, ఐపీసీ కేసులు 498, ఎస్ఎల్ఎల్ కేసులు 84 పరిష్కరించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో, ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్లో ఉన్న చిన్న,చిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా, ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల, దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో, నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా ప్రజలు ఈ అవకాశాన్ని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో, పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ అభినందించారు.

## వాసవి క్లబ్ ఖమ్మం మరియు వాసవి క్లబ్ గాంధీ చౌక్ వారి ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతం




ఖమ్మం, 29 మార్చి (క్రాంతి న్యూస్): గాంధీ చౌక్ చాంబర్ ఆఫ్ కామర్స్ వర్తక సంఘం భవనం నందు, ఆదివారం వాసవి క్లబ్ ఖమ్మం మరియు వాసవి క్లబ్ గాంధీ చౌక్ వారి ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన, ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని, వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇమ్మీడియేట్ పాస్ట్ గవర్నర్ వి ఎన్ గోల్డెన్ స్టార్ కేసీజీఫ్ కొత్త వెంకటేశ్వర్ రావు ( ఇంటర్నేషనల్ డైరెక్టర్ ), 36వ డివిజన్ కార్పొరేటర్ అండ్ జోన్ చైర్మెన్ వి.ఎన్ పసుమర్తి రామ్మోహన్ రావు , గాంధీచౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిర్ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ నుండి కన్సల్టెంట్ రోబోటిక్ మోకీలు మార్పిడి , ఆర్థ్రోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా.రాకేష్ కొమురవెల్లి , డా.భరత్ రెడ్డి కట్ట , డా.అన్వేష్ గౌడ్ సి హెచ్ పాల్గొని ఉచితంగా 3000/- వేల రూపాయలు విలువగల బి.ఎం.డి. పరిక్ష లు మరియు మందులతో పాటు మోకాలి నొప్పి , తుంటి నొప్పి ఇతర ఎముకల , కీళ్ళ సమస్యలు ఉన్నవారికి ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ అందించారు. సుమారు 500 పై చిలుకు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి బ్రెడ్ ప్యాకెట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నుండి పసుమర్తి శ్రీనివాస రావు, ప్రెసిడెంట్ వీ.సీ ఖమ్మం, వెచ్చ కృష్ణ మోహన్ సెక్రటరీ వీ.సీ ఖమ్మం బూర్గుల యస్వంత్ రాజీవ్ ట్రేసరర్ వీ.సీ ఖమ్మం , వాసవి క్లబ్ గాంధీ చౌక్ నుండి బోనగిరి సురేఖ ప్రెసిడెంట్ వీసీ గాంధీ చౌక్ , వేముల లత సెక్రటరీ వీసీ గాంధీ చౌక్ , ధన్నారపు లక్ష్మి భవాని ట్రేసరర్ వీసీ గాంధీ చౌక్ , వెచ్చ వీణ , అర్వపల్లి నిరంజన్ , కురువెళ్ళ జగన్ , గుంటుపల్లి దివాకర్ గుప్తా, వెచ్చ హరిబాబు. దాస శ్రీనివాసరావు , బుర్ల పుల్లారావు , ఆకుల సతీష్ , కాజా వెంకటేశ్వర్లు కాకరపర్తి సూర్యం. గన్నారపు నాగేశ్వరరావు, కొంకి మల్ల మృత్యుంజయరావు , విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






# వేసవిలో ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి లేదంటే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది

స్పోర్ట్స్ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): వేసవి కాలంలో ప్రపంచవ్యాప్తంగా వడగాలుల తీవ్రత పెరుగుతోంది. వరుసగా కొన్ని రోజులు అధిక ఉష్ణోగ్రతలు కొనసాగితే, శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవడానికి మరింత కష్టపడాల్సి వస్తుంది. దీర్ఘకాలం వేడి ప్రభావానికి గురైతే ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. 2025లో వెలువడిన పరిశోధనలు వడగాలులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రమాదాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తీవ్రమైన పరిస్థితుల్లో మరణాలను 33 శాతం వరకు తగ్గించడానికి ప్రత్యేక చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. వడగాలుల సమయంలో శరీరంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా శరీరం సుమారు 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నిలుపుకుంటుంది. కానీ వేడి ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సమతుల్యతను కాపాడుకోవడం కష్టమవుతుంది.



వేడి ఎక్కువైతే డీహైడ్రేషన్ వస్తుంది..

శరీరం చల్లబడటానికి ప్రధానంగా చెమట ద్వారా, చర్మానికి రక్తప్రసరణ పెంచడం ద్వారా పని చేస్తుంది. చెమట గ్రంథులు నీరు, లవణాలు విడుదల చేస్తాయి. ఈ చెమట ఆవిరైపోయే సమయంలో శరీరంలోని వేడి బయటకు వెళ్లిపోతుంది. అలాగే చర్మానికి దగ్గరగా ఉన్న రక్తనాళాలు విస్తరించి ఎక్కువ రక్తాన్ని పంపుతాయి. దీంతో వేడి బయటకు వెళ్ళే ప్రక్రియ వేగవంతమవుతుంది. ఈ రెండు ప్రక్రియలు కలిసి శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి. అయితే ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉన్నప్పుడు లేదా గాలి తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సహజ శీతలీకరణ ప్రక్రియలు సమర్థవంతంగా పనిచేయవు. దీర్ఘకాలం వేడి ప్రభావం వల్ల డీహైడ్రేషన్ ప్రమాదం పెరుగుతుంది. చెమట ద్వారా శరీరం నీటితో పాటు ఎలక్ట్రోలైట్స్‌ను కోల్పోతుంది. తగినంత ద్రవాలు తీసుకోకపోతే అలసట, తల తిరగడం, తలనొప్పి, మూత్రం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన డీహైడ్రేషన్ రక్తపోటు, రక్తప్రసరణపై ప్రభావం చూపి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.

హీట్ ఎగ్జాషన్ స్థితి వస్తే..

శరీరం ఉష్ణోగ్రతను నియంత్రించలేకపోతే హీట్ ఎగ్జాషన్ అనే పరిస్థితి ఏర్పడుతుంది. అధిక చెమట, బలహీనత, వాంతులు, కండరాల నొప్పులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ దశలో చర్మం చల్లగా, తడిగా అనిపించినప్పటికీ శరీరం లోపల వేడి ఎక్కువగా ఉంటుంది. సరైన చికిత్స లేకపోతే ఇది మరింత ప్రమాదకర స్థితికి దారితీస్తుంది. వడగాలుల సమయంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి వడదెబ్బ. ఈ సమయంలో శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కి పైగా పెరుగుతుంది. గందరగోళం, వేగంగా గుండె కొట్టుకోవడం, పొడిగా వేడిగా ఉండే చర్మం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది అత్యవసర వైద్య పరిస్థితి. దీనికి వెంటనే చికిత్స అవసరం అని వైద్యులు సూచిస్తున్నారు.

అవయవాలు దెబ్బతినే ప్రమాదం..

వడదెబ్బ వల్ల మెదడు, గుండె, కిడ్నీలు వంటి ముఖ్య అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అధిక వేడి గుండెపై కూడా ఒత్తిడిని పెంచుతుంది. శరీరాన్ని చల్లబరచడానికి గుండె ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. అంతేకాకుండా వడదెబ్బ కారణంగా కిడ్నీలు కూడా ప్రభావితమవుతాయి. డీహైడ్రేషన్, రక్తప్రవాహం తగ్గిపోవడం వల్ల కిడ్నీల పనితీరు దెబ్బతింటుంది. రాత్రిపూట అధిక ఉష్ణోగ్రతల వల్ల నిద్రలో అంతరాయం కలుగుతుంది. దీని వల్ల చిరాకు, అలసట, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు వస్తాయి. దీర్ఘకాలిక వేడి మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపి ఒత్తిడి, మూడ్ మార్పులకు కారణమవుతుంది. వడగాలుల కారణంగా ఇలా మొత్తం శరీరం అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని వైద్యులు తెలియజేస్తున్నారు.

వడగాలుల నుంచి రక్షణ అవసరం..

కనుక వడగాలుల సమయంలో రక్షణ కోసం సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. దాహం లేకపోయినా తరచూ నీరు తాగాలి. తేలికపాటి, సడలించిన దుస్తులు ధరించాలి. మధ్యాహ్నం వేడి ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం నివారించాలి. ఫ్యాన్లు, ఏసీ, చల్లని ప్రదేశాలు ఉపయోగించాలి. చల్లని స్నానాలు కూడా శరీరాన్ని చల్లబరుస్తాయి. పిల్లలు, వృద్ధులు, పెంపుడు జంతువులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. వీరు వేడి ప్రభావానికి త్వరగా గురవుతారు. హీట్‌వేవ్‌లు శరీర ఉష్ణోగ్రత నియంత్రణను ప్రభావితం చేసి డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ వంటి ప్రమాదాలకు దారితీస్తాయి. కనుక జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. వేడి ప్రభావాన్ని అర్థం చేసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలను నివారించవచ్చు. తీవ్రమైన వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని వైద్యులు చెబుతున్నారు.

# డయాబెటిస్ లేదా హైబీపీ ఉంటే కిడ్నీల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిందే.. ఎందుకంటే..?

స్పోర్ట్స్ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణంగా కనిపించే దీర్ఘకాలిక వ్యాధుల్లో డయాబెటిస్, హైబీపీ ప్రధానమైనవి. ఇవి కిడ్నీల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించడం, ద్రవ సమతుల్యతను నియంత్రించడం, రక్తపోటును సమతుల్యం చేయడం వంటి కీలక పనులను కిడ్నీలు నిర్వహిస్తాయి. కానీ రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం లేదా రక్తపోటు అధికంగా ఉండటం వల్ల కిడ్నీలలోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతింటాయి. దీని ఫలితంగా దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ప్రమాదం పెరుగుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది సికేడి తో బాధపడుతున్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి మెటబాలిక్ వ్యాధులతో సన్నిహిత సంబంధం కలిగి ఉంది. ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవడం వల్ల చాలా మందికి ఇది ఆలస్యంగా గుర్తించబడుతుంది. నిపుణుల ప్రకారం, డయాబెటిస్, హైబీపీ రెండూ కిడ్నీలకు రక్తాన్ని సరఫరా చేసే ఆర్టరీలను దెబ్బతీస్తాయి. దీంతో కిడ్నీలకు రక్తప్రవాహం తగ్గిపోతుంది, వాటి పనితీరు దెబ్బతింటుంది.




ఎలా ప్రభావితం చేస్తాయి..? కిడ్నీల్లో లక్షల సంఖ్యలో నెఫ్రాన్‌లు ఉంటాయి. ఇవి రక్తంలోని వ్యర్థాలను ఫిల్టర్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కానీ దీర్ఘకాలంగా రక్తపోటు ఎక్కువగా ఉంటే ఈ నాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. అలాగే డయాబెటిస్ వల్ల రక్తనాళాల గోడలు మందపడి వాటి సామర్థ్యం తగ్గిపోతుంది. దీని వల్ల క్రమంగా కిడ్నీలు విషపదార్థాలను తొలగించే సామర్థ్యాన్ని కోల్పోతాయి. శరీరంలో ద్రవ సమతుల్యత కూడా దెబ్బతింటుంది. హైపర్‌టెన్షన్‌కు మరో ముఖ్య కారణంగా రెనాల్ ఆర్టరీ స్టెనోసిస్ ను గుర్తించారు. ఇది కిడ్నీలకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు సన్నగవడం లేదా మూసుకుపోవడం వల్ల ఏర్పడుతుంది. ఇక ఈ పరిస్థితి చాలా సందర్భాల్లో గుర్తించబడకుండా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కిడ్నీలకు రక్తప్రవాహం తగ్గిపోవడంతో శరీరం రక్తపోటును పెంచే హార్మోన్లను విడుదల చేస్తుంది. దీంతో హైబీపీ మరింత పెరుగుతుంది. కలర్ డాప్లర్, సీటీ స్కాన్, యాంజియోగ్రఫీ వంటి పరీక్షల ద్వారా ఈ సమస్యను గుర్తించవచ్చు. ముందుగా గుర్తిస్తే చికిత్స ద్వారా సమస్యను నియంత్రించవచ్చు.

ఈ లక్షణాలు కనిపిస్తాయి.. హైబీపీ కిడ్నీలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. అధిక ఒత్తిడి వల్ల రక్తనాళాలు సన్నబడడం, బలహీనపడడం లేదా గట్టిపడడం జరుగుతుంది. దీని వల్ల కిడ్నీలకు రక్తప్రవాహం తగ్గిపోవడం, వ్యర్థాల ఫిల్ట్రేషన్ తగ్గిపోవడం, చివరకు కిడ్నీ ఫెయిల్యూర్ ప్రమాదం పెరుగుతుంది. హైపర్‌టెన్షన్, కిడ్నీ వ్యాధులు పరస్పరం ఒకదానిని మరొకటి పెంచుకుంటూ ప్రమాదకర చక్రాన్ని సృష్టిస్తాయి. కిడ్నీ దెబ్బతింటే రక్తపోటు మరింత పెరుగుతుంది. కిడ్నీ వ్యాధి లక్షణాలు మెల్లగా అభివృద్ధి చెందుతాయి. కాళ్లు, ముఖం వాపు, అలసట, మూత్రంలో మార్పులు, ఫోమీ యూరిన్, నియంత్రణలోకి రాని హైబీపీ వంటి లక్షణాలు కనిపిస్తాయి. డబ్ల్యూఎచ్ఓ సూచనల ప్రకారం డయాబెటిస్ లేదా హైబీపీ ఉన్నవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ముందుగా గుర్తిస్తే కిడ్నీల నష్టం తగ్గించవచ్చు.

జాగ్రత్తలు పాటించాల్సిందే.. కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని ముఖ్యమైన చర్యలు అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం ద్వారా కిడ్నీ నాళాల నష్టం నివారించవచ్చు. రక్తపోటును నియంత్రణలో ఉంచడం ద్వారా కిడ్నీల పనితీరును రక్షించవచ్చు. అలాగే యూరిన్ ప్రోటీన్, క్రియాటినిన్ వంటి పరీక్షల ద్వారా కిడ్నీల నష్టాన్ని ముందుగానే గుర్తించవచ్చు. సమతుల ఆహారం, నిత్య వ్యాయామం, పొగతాగడం మానడం వంటి ఆరోగ్యకర జీవనశైలి మార్పులు గుండెతోపాటు కిడ్నీ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించడం, మందులను సకాలంలో తీసుకోవడం చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యలను నియంత్రించవచ్చు. డయాబెటిస్, హైబీపీ కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణాలు. ఇవి సంవత్సరాల పాటు మౌనంగా నష్టం కలిగిస్తాయి. రెనల్ ఆర్టరీ స్టెనోసిస్ వంటి సమస్యలు కూడా గుర్తించకుండా ఉంటే పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తాయి. ముందస్తు పరీక్షలు, సరైన చికిత్సతో తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు. రక్తంలో చక్కెర, రక్తపోటు నియంత్రణతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని పాటించడం ద్వారా కిడ్నీ వ్యాధి ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి కీలకంగా పని చేస్తాయని వైద్యులు తెలియజేస్తున్నారు.

# ఇలా ఆడితే, విరాట్ కోహ్లీని ఆపడం కష్టమే



స్పోర్ట్స్ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఇలా ఆడితే, విరాట్ కోహ్లీని ఆపడం కష్టమే అంటూ సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ వెల్లడించారు. బెంగళూరు చేతిలో సన్ రైజర్స్ తొలి మ్యాచ్ ఓడింది. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ 69 పరుగులతో ఇరగదీశాడు. ఈ దెబ్బకు 6 వికెట్ల తేడాతో హైదరాబాద్ చిత్తుగా ఓడింది. ఇక ఈ మ్యాచ్ అనంతరం విరాట్ కోహ్లీ బ్యాటింగ్, హైదరాబాద్ ఓటమిపై కెప్టెన్ ఇషాన్ కిషన్ స్పందించాడు.

కోహ్లీని ఔట్ చేసి ఉంటే, గెలిచేవాళ్లం

తొలి మ్యాచ్ లో బెంగళూరు బ్యాటింగ్ అద్భుతంగా ఉందని ప్రశంసించాడు. ముఖ్యంగా ఛేజింగ్ చేసేటప్పుడు విరాట్ కోహ్లీ అస్సలు పట్టు వదలబోడని.. ఇలాంటి ఇన్నింగ్స్ అతను ఎన్నో ఆడాడని గుర్తు చేశారు. అయితే విరాట్ కోహ్లీని త్వరగా ఔట్ చేయాలని చాలా ప్రయత్నం చేశాం.. కానీ అతను మాత్రం అస్సలు చిక్కలేదని వెల్లడించారు ఇషాన్ కిషన్. లేకపోతే, మేమే గెలిచే వాళ్ళం అన్నారు. అయితే ఈ టోర్నమెంటులో విరాట్ కోహ్లీ ఫామ్ ఇలాగే కొనసాగితే అతన్ని ఆపడం ఎవరి తరం కాదన్నారు.

బెంగళూరు మ్యాచ్ లో తమ బ్యాటింగ్ అద్భుతంగా ఉన్నప్పటికీ..బౌలింగ్ లో విఫలమైనట్లు తెలిపారు. తర్వాతి మ్యాచ్ లో వీటన్నిటిని చక్కదిద్దుకొని, కం బ్యాక్ ఇస్తామని ప్రకటించాడు కొత్త కెప్టెన్ ఇషాన్ కిషన్. కాగా ఈ మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ 201 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని కేవలం 15.4 ఓవర్లలో ఫినిష్ చేసింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. దీంతో ఆరు వికెట్ల తేడాతో విక్టరీ అందుకుంది బెంగళూరు.

# విమర్శకులపై మిచెల్ స్టార్క్ ఫైర్..

## కేకేఆర్ జట్టుకు అభిమానులకు క్షమాపణలు



స్పోర్ట్స్ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు గట్టి ఎదురు దెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ఆ జట్టు ప్రధాన బౌలర్ మిచెల్ స్టార్క్ భుజం, మోచేయి గాయాల కారణంగా సీజన్ తొలి సగానికి దూరం కానున్నట్లు ప్రకటించారు. అయితే, తన లభ్యతపై భారత మీడియాలో వస్తున్న కొన్ని కథనాలు, కొందరు వ్యక్తులు చేస్తున్న విమర్శలపై స్టార్క్ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన గాయం తీవ్రత ఆస్ట్రేలియా సమ్మర్ సీజన్ సమయంలో తనకు తెలియదని, ప్రస్తుతం తాను కోలుకోవడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన వివరించారు. “కొందరు వ్యక్తులు తమ ప్లాట్‌ఫారమ్‌లను వాడుకుని ఆటగాళ్ల గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. నా శరీరం గురించి నాకంటే వారికే ఎక్కువ తెలుసన్నట్టు వింత వాదనలు చేస్తున్నారు” అని స్టార్క్ ఘాటుగా స్పందించారు.

మరోవైపు, కీలక సమయంలో గాయం కారణంగా జట్టుకు అందుబాటులో లేకపోవడంపై స్టార్క్ ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యానికి, అభిమానులకు క్షమాపణలు తెలియజేశారు. ఈ విరామం జట్టుకు ఇబ్బందికరమని తనకు తెలుసని, కానీ తాను ఇప్పటికీ ఢిల్లీ జట్టుకే కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను జట్టు మేనేజ్‌మెంట్‌తో నిరంతరం టచ్‌లోనే ఉన్నానని, వీలైనంత త్వరగా కోలుకుని మైదానంలోకి దిగేందుకు ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చారు. గత వేలంలో భారీ ధరకు అమ్ముడైన స్టార్క్, సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం డెల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ, స్టార్క్ పునరాగమనం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# గంభీర్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పు..

## వారికి 36 గంటలు డెడ్‌లైన్ విధించిన ధర్మాసనం



స్పోర్ట్స్ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఏఐ ద్వారా సృష్టించిన నకిలీ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ తన గుర్తింపును దుర్వినియోగం చేస్తున్నారని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. తాజాగా గంభీర్ పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు.. గంభీర్‌కు అనుకూలంగా తీర్పును ఇచ్చింది. గంభీర్ పేరు, చిత్రం, వాయిస్, ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను నిరోధించేలా మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. 36 గంటల్లో ఆ వీడియోలను తొలగించాలని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించింది. గంభీర్ తరపు న్యాయవాదులు పలు సోషల్ మీడియా అకౌంట్స్, ఆన్‌లైన్ సెల్లర్స్ గంభీర్ గుర్తింపును దుర్వినియోగం చేస్తూ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, అనధికార ఉత్పత్తులను విక్రయిస్తున్నారని వాదించారు. ఆ వాదనలతో కోర్టు ఏకభవించింది. ఈ సందర్భంగా జస్టిస్ జ్యోతి సింగ్ మాట్లాడుతూ..అత్యంత ప్రతిభావంతులైన భారత క్రికెటర్లలో గంభీర్ ఒక్కరని, అతను అనుమతి లేకుండా ఆదాయం ఆర్జించేలా అతని కంటెంట్‌ను, వస్తువులను మార్కెట్‌లోకి తీసుకరావడం అతని వ్యక్తిగత, ప్రచార హక్కులను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు. 36 గంటల్లో ఆ కంటెంట్‌ను తొలగించడంతోపాటు బాధ్యుల వివరాలను వెల్లడించాలని ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్స్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, టెక్ ప్లాట్‌ఫామ్స్ మెటా, గూగుల్‌లను ఆదేశించింది.

# వారిపై రెండేళ్ల నిషేధం సరిపోదు..

## మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సిందే.!



స్పోర్ట్స్ న్యూస్, 29 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ ఆరంభానికి ముందు కొందరు విదేశీ ఆటగాళ్లు ప్లేట్ ఫిరాయించడం పరిపాటి అయింది. నిరుడు హ్యారీ బ్రూక్, ఇప్పుడేమే బెన్ డకెట్.. ఇద్దరూ ఇంగ్లండ్ ఆటగాళ్లు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆఖరి నిమిషంలో హ్యాండిచ్చారు. జట్టు కూర్పు దాదాపు ఖరారైన సమయంలో క్రికెటర్లు ‘మేము వైదొలుగుతన్నాం’ అని చెప్పడాన్ని ఇక ఏమాత్రం తేలికగా తీసుకోవవద్దని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అంటున్నాడు. ఆఖరి నిమిషంలో ఏదో సాకు చూపి మేము ఆడలేము అంటూ కూల్‌గా హ్యాండిచ్చే విదేశీ క్రికెటర్లపై రెండేళ్ల నిషేధం సరిపోదని, మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలని సన్నీ డిమాండ్ చేస్తున్నాడు.

ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు ఏదో కారణంతో వైదొలిగే ఆటగాళ్లకు తగిన బుద్ధి చెప్పాలని గవాస్కర్ అభిప్రాయ పడుతున్నాడు. ప్రస్తుతం అమలులో ఉన్న శిక్ష వ్యవస్థను సమీక్షించాలని బీసీసీఐకి అతడు సూచించాడు. ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాళ్లు ఆఖరి నిమిషంలో వైదొలిగితే వారిపై రెండేళ్ల నిషేధం విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని గవాస్కర్ డిమాండ్ చేశాడు. మరొకరు ఇలాంటి పొరపాటు చేయకుండా చూసేందుకు గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపాడు.

‘యాషెస్ సిరీస్‌లో బెన్ డకెట్ బాగా ఆడాడు. ది హండ్రెడ్ వేలంలో అతడికి ఆశించినంత ధర దక్కలేదంటే పరిస్థితి వేరేలా ఉండేది. కానీ, అతడిక మంచి ధర వచ్చింది. అప్పుడు అతడు దేశం తరపున ఆడడంపై దృష్టి సారించాలని ఫ్రాంచైజీకి చెప్పి ఉండాల్సింది. కానీ, మనోడు అలా చేయలేదు. ఇప్పుడు ఐపీఎల్ ఆడేందుకు దేశం కోసం ఆడాలని ఉందనే సాకు చూపించాడు. కాబట్టి.. ప్రస్తుతం అములో ఉన్న రెండేళ్ల నిషేధం పెద్దగా ఫలితమివ్వడం లేదు. అందుకని ఆటగాళ్లపై ప్రభావం పడేలా కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే వారు రెండేళ్ల తర్వాత ఐపీఎల్ ఆడుతూనే ఉంటారు’ అని గవాస్కర్ పేర్కొన్నాడు.

నిరుడు మినీ వేలంలో బెన్ డకెట్‌ను రూ.6.25 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. ఈ విధ్వంసక ఓపెనర్ ఈసారి తమ బ్యాటింగ్ అస్త్రం అవుతాడని ఢిల్లీ యాజమాన్యం భారీ ఆశలు పెట్టుకుంది. కానీ, అతడు మాత్రం ‘నాకు ఇంగ్లండ్‌కు ఆడాలని ఉంది. వేసవి సిరీస్ కోసం తాను మానసికంగా, శారీరకంగా సిద్ధంగా ఉండాలని భావిస్తున్నా. అందుకే ఐపీఎల్ నుంచి వైదొలగాలనే కష్టమైన నిర్ణయం తీసుకున్నా. నన్ను క్షమించండి’ అని పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే.

# సినిమా న్యూస్




## ‘విశ్వంభర’ నుంచి డబుల్ ట్రీట్ రెడీ




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభర కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ చిత్రం మొదటి నుంచే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. అయితే వీఎఫ్ఎక్స్ పనుల్లో జాప్యం కారణంగా ఈ సినిమా విడుదల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది.తాజా సమాచారం ప్రకారం, ‘విశ్వంభర’ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ అభిమానులకు డబుల్ సర్ప్రైజ్ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ ట్రైలర్‌ను విడుదల చేయడమే కాకుండా, అదే సమయంలో కొత్త రిలీజ్ డేట్‌ను కూడా ప్రకటించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ముందుగా శ్రీరామనవమి సందర్భంగా ఈ అప్‌డేట్ ఇవ్వాలని భావించినప్పటికీ, అదే సమయంలో ఇతర భారీ చిత్రాల అప్‌డేట్లు ఉండటంతో చిత్ర యూనిట్ తమ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నట్లు సమాచారం. అయితే త్వరలోనే భారీ స్థాయిలో ప్రమోషన్స్ ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. అందాల భామ త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనగా, రాబోయే ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే ఈ అంచనాలు మరింత రెట్టింపు అవుతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్ ప్రధానంగా ఉండే ఈ సోషియో ఫాంటసీ చిత్రంలో చిరంజీవి మరోసారి కొత్త లుక్, పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారని సమాచారం. కాగా ‘విశ్వంభర’ నుంచి రాబోయే ట్రైలర్ మరియు రిలీజ్ డేట్ ప్రకటనపై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. మెగాస్టార్ నుంచి ఈ డబుల్ ట్రీట్ ఎప్పుడు వస్తుందా అని మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## బాలయ్య సినిమాలో డింపుల్ హయాతి ?

నందమూరి బాలకృష్ణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సినిమాలతో పాటు రాజకీయాల్లో దూసుకు వెళ్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నందమూరి బాలయ్య, అటు ప్రజాసేవలో కూడా ముందుంటారు. ముఖ్యంగా సినిమాలకు ప్రాధాన్యత ఇచ్చే నందమూరి బాలకృష్ణ ఏడాదికి ఒకటి లేదా రెండు సినిమాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇక ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మరో కొత్త సినిమా చేస్తున్నారు నందమూరి బాలయ్య. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా ముంబై బ్యాక్ డ్రాప్ తో కొనసాగుతుందని టాక్.

ఇందులో బాలకృష్ణ గ్యాంగ్ స్టార్ పాత్రలో కనిపిస్తారని అంటున్నారు. ఇప్పటికే గోపీచంద్, నందమూరి బాలకృష్ణ కాంబినేషన్ లో వీర సింహారెడ్డి సినిమా వచ్చి సక్సెస్ అయింది. ఇక ఇప్పుడు వీళ్ళ కాంబినేషన్ లో మరో సినిమా వస్తోంది. ఇక ఈ సినిమాలో ఇప్పటికే నయనతార మెయిన్ హీరోయిన్ గా ఫైనల్ కాగా, మరో కొత్త హీరోయిన్ తెరపైకి వచ్చారు. ఇటీవల రవితేజ సినిమాతో మెరిసిన డింపుల్ హయాతి బాలయ్య సినిమాలో రెండో హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తోంది. సినిమా సెకండ్ పార్ట్ లో డింపుల్ పాత్ర ఉంటుందని సమాచారం. ఈ మేరకు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఈ సినిమాకు వెంకట సతీష్ కిలారు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## సుకుమార్ బ్యానర్‌లో ప్రియదర్శి

టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ దర్శకులలో ఒకరైన సుకుమార్ చాలా కాలం క్రితమే కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సుకుమార్ రైటింగ్స్ అనే బ్యానర్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ బ్యానర్‌లో పలు సినిమాలు తెరకెక్కి మంచి గుర్తింపును సంపాదించాయి. తాజా సమాచారం ప్రకారం, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో మరికొన్ని రోజుల్లో టాలీవుడ్ యువ నటుడు ప్రియదర్శి హీరోగా ఓ కొత్త సినిమా ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి ఓ కొత్త దర్శకుడు దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం.

అలాగే, మరికొన్ని రోజుల్లో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నట్లు టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇక హీరోగా కెరీర్ ప్రారంభించిన తొలి దశలో ప్రియదర్శి మంచి విజయాలను అందుకుంటూ ముందుకు సాగాడు. అయితే, ఈ మధ్యకాలంలో మాత్రం ఆయనకు వరుసగా ఫ్లాప్స్ ఎదురవుతున్నాయి. ఈ వారం ప్రియదర్శి హీరోగా తెరకెక్కిన ‘సుయోధన’ చిత్రం విడుదలైంది. అయితే ఈ సినిమాకు కూడా ప్రేక్షకుల నుండి ఆశించిన స్థాయిలో స్పందన దక్కడం లేదని తెలుస్తోంది.



## ఆరోజు ‘జైలర్ 2’ రిలీజ్?

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం ‘జైలర్ 2’ చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు అనిరుద్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. 2023లో విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ‘జైలర్’ చిత్రానికి ఇది కొనసాగింపుగా రూపొందుతోంది. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా విడుదల తేదీపై అధికారిక ప్రకటన మాత్రం ఇప్పటివరకు రాలేదు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్‌కు సంబంధించిన ఓ వార్త కోలీవుడ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది.



ఈ చిత్రాన్ని జన్మాష్టమి సందర్భంగా సెప్టెంబర్ 4వ తేదీన విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మరో రెండు, మూడు రోజుల్లో వచ్చే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కలానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, ఎస్.జె. సూర్య, రమ్య కృష్ణన్, యోగి బాబు, మీర్నా, అన్నా రాజన్, జతిన్ సర్నా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com